manisakshiteluguduliy@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal,

సంపుటి 03 , సంచిక : 07 , బుధవారం. 23 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా..
జైలుకెళ్లేందుకు సిద్ధం: షేక్ హసీనా



వివరాలు 2 లో

ఉరిశిక్ష రాజకీయ ప్రేరేపితమని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని స్పష్టం
అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే లక్ష్యం
బంగ్లాలో ఉగ్రవాదం ముప్పు తీవ్రంగా ఉందన్న మాజీ ప్రధాని
తిరిగి వచ్చే విషయంపై ప్రభుత్వాలతో చర్చలు జరపలేదని వెల్లడి
బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశా

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళతాననే దానికంటే, ఏ విధంగా వెళతాననేదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో, చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. 2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలువుదీరిన ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. ఈ ప్రక్రియ ఎంతమాత్రం నిష్పక్షపాతంగా లేదని, ఇది కేవలం తనను రాజకీయంగా అణచివేయడానికి ఉద్దేశించిన కుట్ర అని ఆమె ఆరోపించారు. ఈ కేసులో తనకు న్యాయమైన విచారణ జరగదని ముందే ఊహించానని, అందుకే ముందుగానే బంగ్లాదేశ్ వదిలి వచ్చానని ఆమె తెలిపారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉగ్రవాదం ముప్పు తీవ్రంగా ఉందని, అక్కడి పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే తన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. అయితే, తిరిగి వచ్చే విషయంపై ప్రభుత్వాలతో చర్చలు జరపలేదని ఆమె వెల్లడించారు.

జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట



వివరాలు 2 లో

మహిళను లైంగికంగా వేధించారనే ఆరోపణలు
ఇప్పటికే సీఐపై సస్పెన్షన్ వేటు వేసిన ప్రభుత్వం
శ్రీనివాసులు రెడ్డిని అరెస్ట్ చేయవద్దన్న సుప్రీంకోర్టు
మహిళపై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు

మహిళపై లైంగిక వేధింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడి బలవంతంగా అబార్షన్ చేయించారనే తీవ్ర ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో తదుపరి విచారణ జరిగే వరకు శ్రీనివాసులు రెడ్డిని అరెస్టు

జూరాలకు నీళ్లివ్వండి.. కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్





వివరాలు 2 లో



వివరాలు 2 లో

దసరాకు ముందే కొత్త పెన్షన్లు!

కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు.. దసరాకు ముందే పంపిణీ!
తెలంగాణలో కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్‌లో కొత్త పెన్షన్ల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22: తెలంగాణలో కొత్త పెన్షన్లపై మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్‌లో కొత్త పెన్షన్ల ప్రారంభానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దసరా పండుగకు ముందే అర్హులైన లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని సూచించారు. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

ఒంటరి మహిళలు, వితంతువులకు పూర్తి స్థాయిలో పెన్షన్లు అందజేయాలని మంత్రి సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ పెన్షన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా నాటికి కొత్త పెన్షన్ల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై
ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది: రేవంత్ రెడ్డి



వివరాలు 2 లో

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష
ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్లు రేవంత్ వెల్లడి
విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్య

తెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు.

అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా

సీఎం రేవంత్ చేతకానితనం వల్లే ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం: కేటీఆర్..



వివరాలు 2 లో

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు.

ఆదిలాబాద్ జిల్లా: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని

ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు, అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది: రేవంత్ రెడ్డి

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్లు రేవంత్ వెల్లడి

విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్యతెలంగాణ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు, సంక్షేమ పథకాల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వం దళితులు, ఆదివాసీలు, గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల పట్టాలు అందించిన ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే తమ ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 31 శాతం దళితులకు, 17 శాతం ఎస్టీలకు మంజూరు చేసి సంక్షేమంలో పెద్దపీట వేశామని వెల్లడించారు.

అట్టడుగు వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న పలు విప్లవాత్మక చర్యలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఉదయం పూట పౌష్టికాహార బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, అలాగే 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద కుటుంబాలకు నాణ్యమైన భోజనాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులు, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహార నిధులను బడ్జెట్ అడ్డంకులు లేకుండా నేరుగా 'గ్రీన్ ఛానెల్' ద్వారా తక్షణమే విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని, అందుకే పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వర్గాల పురోగతికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీఎం రేవంత్ చేతకానితనం వల్లే ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదం: కేటీఆర్..

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు.ఆదిలాబాద్ జిల్లా: ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి ముగ్గురు చిన్నారులు మృతిచెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదంలో మరో 23 మంది చిన్నారులు గాయపడ్డారని, వారికి వెంటనే మెరుగైన చికిత్స అందించి ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఘోర వైఫల్యం వల్లే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అభంశుభం తెలియని పిల్లలు అన్యాయంగా బలైపోయారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వైద్య రంగాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా విధ్వంసం చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సంఘటనకు ఆయనే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న దుస్థితులపై అనేకసార్లు జిల్లా స్థాయి బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారని తెలిపారు. అయినా మొద్దు నిద్ర వీడని రేవంత్ సర్కార్‌లో కనీస చలనం కనిపించలేదన్నారు. అత్యంత పకర్బంది చర్యలు తీసుకోవాల్సిన పిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని ఆరోపించారు. కనీస నిర్వహణ లేకపోవడం వల్లే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని కేటీఆర్ ఆగ్రహించారు.

ఆదిలాబాద్ రిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లోని పిల్లల వార్డులు, ఐసీయూలను వెంటనే నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ సర్కార్ చేతకానితనం వల్ల పిల్లలను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతి కుటుంబానికీ రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ డిమాండ్ చేశారు.

జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

మహిళను లైంగికంగా వేధించారనే ఆరోపణలు ఇప్పటికే సీఐపై సస్పెన్షన్ వేటు వేసిన ప్రభుత్వం శ్రీనివాసులు రెడ్డిని అరెస్ట్ చేయవద్దన్న సుప్రీంకోర్టుమహిళపై లైంగిక వేధింపులు, ట్రాక్‌మెయిలింగ్‌కు పాల్పడి బలవంతంగా అబార్షన్ చేయించారనే తీవ్ర ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురైన జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో తదుపరి విచారణ జరిగే వరకు శ్రీనివాసులు రెడ్డిని అరెస్టు చేయవద్దని, ఆయనపై ఎలాంటి బలవంతపు చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని హైదరాబాద్ పోలీసులకు సుప్రీంకోర్టు స్పష్టమైన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై ఈరోజు సుదీర్ఘ విచారణ చేపట్టింది. బాధితురాలిని లైంగికంగా వేధించారనే ఆరోపణలపై గతంలో తెలంగాణ ప్రభుత్వం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ క్రమంలో అరెస్టు నుంచి మినహాయింపు కోరుతూ ముందస్తు బెయిల్ కోసం ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ ఆయన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ శ్రీనివాసుల రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో, సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టి పోలీసులకు రక్షణ ఉత్తర్వులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

2026 డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉంటా.. జైలుకెళ్లేందుకు సిద్ధం: షేక్ హసీనా

ఉరిశిక్ష రాజకీయ (ప్రేరేపితమని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని స్పష్టం అవామీ లీగ్ పార్టీని పునర్నిర్మించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే లక్ష్యం బంగ్లాలో ఉగ్రవాదం ముప్పు తీవ్రంగా ఉందన్న మాజీ ప్రధాని తిరిగి వచ్చే విషయంపై ప్రభుత్వాలతో చర్చలు జరపలేదని వెల్లడి బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. 2026 డిసెంబర్ నాటికి తాను తప్పకుండా స్వదేశానికి తిరిగి వెళ్తానని ఆమె స్పష్టం చేశారు. తాను ఎప్పుడు వెళితానన్నే దానికంటే, ఏ విధంగా వెళతానన్నదే అత్యంత ప్రధానమని ఆమె వ్యాఖ్యానించారు. ఒక ఆంగ్ల వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో హసీనా ఈ విషయాలను వెల్లడించారు. తన పునరాగమనం శాంతియుత మార్గంలో, చట్టబద్ధంగానే ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.2025 నవంబర్‌లో బంగ్లాదేశ్ ట్రిబ్యునల్ తనకు మరణశిక్ష విధించడాన్ని హసీనా తీవ్రంగా ఖండించారు. అది పూర్తిగా రాజకీయ (ప్రేరేపితమని, అన్యాయమైన తీర్పు అని ఆమె ఆరోపించారు. తన నిష్క్రమణ అనంతరం కొలుపుదీరిన (ప్రస్తుత (ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధమైనదిగా, తనపై జరుగుతున్న విచారణను ఒక ప్రహసనంగా ఆమె అభివర్ణించారు. తన రాజకీయ పోరాటంలో భాగంగా జైలుకు వెళ్లేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు.ప్రస్తుతం రాజకీయ కార్యకలాపాలపై నిషేధం ఎదుర్కొంటున్న తన 'అవామీ లీగ్' పార్టీని పునర్నిర్మించడం, పార్టీ శ్రేణులతో సంబంధాలను తిరిగి బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తానని హసీనా వివరించారు. బంగ్లాదేశ్‌లో (ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడమే తన (ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. (ప్రస్తుత బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద, తీవ్రవాద శక్తుల నుంచి ముప్పు పొంచి ఉందని, ఇది కేవలం ఆ దేశ అంతర్గత సమస్య మాత్రమే కాదని, ఒక తీవ్రమైన (ప్రాంతీయ ముప్పు అని ఆమె హెచ్చరించారు.అయితే, తన పునరాగమన (ప్రణాళికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా ఖరారు కాలేదని ఆమె వెల్లడించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ లేదా భారత (ప్రభుత్వాలతో తాను ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక లేదా అనధికారిక చర్చలు జరపలేదని హసీనా స్పష్టం చేశారు.

జూరాలకు నీళ్లివ్వండి.. కర్ణాటక సీఎంకు రేవంత్ ఫోన్

జూరాలకు 5 టీఎంసీల నీరు ఇవ్వాలని కోరిన రేవంత్ నీటి విడుదలకు శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం

బెంగళూరులో శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేల భేటీ విడతల వారీగా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి

జూరాల నీటి కోసం రైతుల ఆందోళన ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం ఫోన్‌లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఆయనకు వివరించారు.జూరాల నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఐదు టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మేగా రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. కర్ణాటక సీఎంతో చర్చించాల్సిన అంశాలపై వారితో మాట్లాడారు.అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు బెంగళూరుకు బయలుదేరారు. మంగళవారం రాత్రి 8 గంటలకు శివకుమార్‌తో భేటీ కానున్నారు. జూరాలకు నీరు ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పనున్నారు. ఐదు టీఎంసీల నీటిని ఒకేసారి కాకుండా విడతల వారీగా విడుదల చేయాలని కోరనున్నారు.జూరాలకు సాగునీరు విడుదల చేయాలని కోరుతూ రైతులు ఇప్పటికే ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలకు బీఆర్ఎస్ మద్దతు (ప్రకటించింది. బీజేపీ కూడా ఈ అంశంపై స్పందించింది. దీంతో జూరాల నీటి వ్యవహారం రాజకీయంగానూ (ప్రాధాన్యం సంతరించుకుంది.

అలర్ట్: చర్చలు విఫలం
5 రోజులు బ్యాంకులు బంద్!

- దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు సంఘాల పిలుపు
- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల సమ్మె
- శని, ఆదివారాలతో కలిపి మొత్తం ఐదు రోజులు బ్యాంకులు బంద్
- వారానికి 5 రోజుల పని ప్రధాన డిమాండ్‌గా ఉన్న యూనియన్లు
- లావాదేవీలు ముందుగానే పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచన

దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడనుంది. బ్యాంకు యూనియన్లు, ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. ఫలితంగా సెప్టెంబర్ చివరి వారంలో వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి.

వారానికి ఐదు రోజుల పనిదినాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ బ్యాంకు సంఘాలు కొంతకాలంగా నిరసనలు తెలుపుతున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక శాఖ సూచన మేరకు మంగళవారం డిప్యూటీ లేబర్ కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. ఐదు రోజుల పని విధానం అంశం పరిశీలనలో ఉందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అసంతృప్తి వ్యక్తం చేశాయి.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సమ్మె చేపట్టాలని నిర్ణయించాయి. సమ్మెకు ముందు సెప్టెంబర్ 26, 27 తేదీల్లో శని, ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సాధారణ సెలవులు ఉన్నాయి. దీంతో మొత్తం ఐదు రోజుల పాటు బ్యాంకింగ్ లావాదేవీలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఇదే డిమాండ్లతో ఈ నెల 11న కూడా బ్యాంకు సంఘాలు సమ్మె నిర్వహించిన విషయం విదితమే. ఈ పరిణామాల దృష్ట్యా, వినియోగదారులు తమ ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. -బి



ట్రంప్‌కు జై కొట్టినా.. భారత సంతతికి తప్పని అవమానాలు!

- ట్రంప్‌కు మద్దతిస్తున్న భారత సంతతికి జాత్యహంకార వ్యాఖ్యలు
- భావజాలం కన్నా జాతే ముఖ్యమంటున్న కొందరు ట్రంప్ మద్దతుదారులు
- భారత సంతతి నేత హర్మీత్ ధిల్లాన్‌పై సొంత వర్గం నుంచే దాడి
- గతంలో ప్రోగ్రెసివ్‌లకే పరిమితమైన దాడులు.. ఇప్పుడు కన్జర్వేటివ్‌లపైనా
- "అసలైన అమెరికన్" అని నిరూపించుకోవాల్సిన దుస్థితి

అమెరికాలో డొనాల్డ్ ట్రంప్, ఆయన 'మాగా' (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) ఉద్యమానికి గట్టి మద్దతుదారులుగా ఉన్న భారత సంతతి కన్జర్వేటివ్‌లకు ప్రస్తుత అనూహ్య అనుభవాలు ఎదురవుతున్నాయి. తమ భావజాలం తమను అమెరికన్‌లుగా పూర్తిస్థాయిలో గుర్తిస్తుందని వారు భావిస్తున్నప్పటికీ, వారిలో కొందరు సొంత పార్టీ నుంచే జాత్యహంకార వ్యాఖ్యలను, వివక్షను ఎదుర్కోవడం చర్చనీయాంశంగా మారింది.

ట్రంప్ రాజకీయాల్లో భావజాలానికే ప్రాధాన్యత ఉంటుందని, జాతి, మూలాలకు తావుండదని చాలా మంది భారతీయ-అమెరికన్లు విశ్వసించారు. అయితే, ఇటీవలి పరిణామాలు దీనికి భిన్నంగా ఉన్నాయి. వారు భావజాల పరంగా తమ నిబద్ధతను చాటుకున్నప్పటికీ, "మీరు ఎంతవరకు అమెరికన్లు?" అనే ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తోందని (ప్రముఖ కాలమిస్ట్ చిదానంద్ రాజఘట్ట తన కథనంలో విశ్లేషించారు.

ట్రంప్ (ప్రభుత్వంలో పనిచేస్తున్న చండీగఢ్ మూలాలున్న హర్మీత్ ధిల్లాన్, తనను తాను అమెరికన్‌గా చాటుకునేందుకు బీఫ్ డిన్నర్ ఫోటో పోస్ట్ చేశారు. దీనిపై 'మాగా' మద్దతుదారులే ఆమెను ఎగతాళి చేశారు. తనను 'పేపర్‌వర్క్ అమెరికన్' అంటూ రోజూ జాత్యహంకార వ్యాఖ్యలు ఎదుర్కొంటున్నానని ఆమె స్వయంగా తెలిపారు. అలాగే, దినేశ్ డిసౌజా తన కుమార్తెపై వచ్చిన జాతి వివక్ష దాడిని తిప్పికొట్టేందుకు, ఆమె తల్లి శ్వేతజాతీయురాలని చెప్పాల్సి రావడం విమర్శలకు దారితీసింది. గతంలో వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ వంటి వారు కూడా తమ అమెరికన్ గుర్తింపును నిరూపించుకోవడానికి (ప్రయత్నించాల్సి వచ్చింది.సాధారణంగా (ప్రగతిశీల భావజాలం కలిగిన (ప్రవీణ్ జయపాల్ వంటి నేతలు 'మీ దేశానికి తిరిగి వెళ్లండి' వంటి విమర్శలను మొదటి నుంచీ ఎదుర్కొంటున్నారు. అయితే, ఇప్పుడు ట్రంప్ వాదాన్ని అత్యంత బలంగా వినిపిస్తున్న కన్జర్వేటివ్‌లు సైతం అదే వర్గం నుంచి ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం గమనార్హం.



వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలిశాంతియుతంగా శోభాయాత్ర లు నిర్వహించాలి

- భక్తులు, నిర్వాహకులు అధికారులకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి ఏర్పాట్ల పరిశీలన....

జగిత్యాల /రాయికల్ ,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ -23





భక్తి శ్రద్ధలతో రాయికల్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

రాయికల్ పట్టణ శివారులోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రేన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.....

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 23:



జగిత్యాల జిల్లాను క్షయ వ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలు, టీబీ బాధితుల గుర్తింపు, నిర్ధారణ, చికిత్స, పోషకాహార సహాయం, అవగాహన కార్యక్రమాలపై అధికారులు కలెక్టర్‌కు వివరించారు.జిల్లాలో టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం అందిస్తున్న చికిత్సను సకాలంలో అందించాలని కలెక్టర్ సూచించారు.టీబీ బాధితులు చికిత్సను మధ్యలో నిలిపివేయకుండా నిరంతరం కొనసాగించేలా వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు మరియు చికిత్సపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి అనుమానిత కేసులను గుర్తించాలని సూచించారు.

టీబీ నిర్మూలనకు వైద్య మరియు ఆరోగ్య శాఖతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, విద్య, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.టీబీ బాధితులకు పోషకాహార సహాయం అందించడం, వారి కుటుంబాలకు అవసరమైన సహకారం కల్పించడం, ప్రజల్లో వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం ద్వారా టీబీ ముక్త్ భారత్" లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సుజాత, జిల్లా టి బి ఆఫీసర్, డా.శ్రీనివాస్, డిఆర్డిఓ రఘువరన్ డిఈవో రాము లేబర్ ఆఫీసర్ సురేందర్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత మహా అన్నప్రసాద వితరణ....

కోరుట్ల అర్సి ఇంచార్జ్ (మణి సాక్షి)న్యూస్ సెప్టెంబర్ 23:



కోరుట్ల నియోజకవర్గ వినాయక మండపం వద్ద అత్యంత వైభవోపేతంగా మహా అన్నప్రసాద వితరణ జరిగింది. అంతకు ముందు పంచలోహల విఘ్నేశ్వర విగ్రహానికి ఆవు పాలాభిషేకం చేసి, అందరూ భక్తులతో పాలాభిషేకం చేయించి తదుపరి అన్న ప్రసాద వితరణ కోరుట్ల పబ్లిక్ స్కూల్ పిల్లలకు ఆహ్లాదభరితంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ప్లాస్టిక్ రహితంగా ఉండాలని, పిల్లలకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యతలు తెలియజేసి భావి తరాలకు బంగారు బాటలు వేయాలని అవగాహన కల్పించి వారికి స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసెస్ లో అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుమ్లాపూర్ గ్రామ వార్డు మెంబర్ అడ్లగట్ట సురేష్, ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్, మండల ఉప సర్పంచ్ ఫోరం ఉప అధ్యక్షుడు బనవేని రమేష్, కోరుట్ల నియోజకవర్గం మాజీ పిఏసి వోద్నాల రామారావు సౌజన్య యువ నాయకులు, సాధక్ లు, సాయి కృష్ణ, సురేష్, అఖినవ్, సంజీవ్, శ్రీనివాస్, శశి, వీర మహిళలు కవిత, లహరి జగిత్యాల పట్టణ సాధక్ సతీష్, మెట్ పల్లి నుండి జిల్లా సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, ఏలుగందుల అజయ్, మారుతి, సనత్ మల్లాపూర్ నుండి పెంబి మహేందర్, రాంప్రసాద్ ఆర్మూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు చిరంజీవి, రాములు పాల్గొన్నారు



గణేష్ నవరాత్రి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో గణేష్ హోమంలిరాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు....

హైదరాబాద్: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన అధికారిక నివాస గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విఘ్నేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు పుష్కలంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలనిస్వామివారిని వేడుకున్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు ఎలాంటి అవరోధాలు లేకుండా అన్ని విఘ్నాలు తొలగించాలని ప్రార్థించారు.



కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి....

జగిత్యాల/గొల్లపెల్లి (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 23:

కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ 01/01/2026 13/08/2026 పొందిన రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి తెలియజేశారు. గొల్లపెల్లి మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందినరైతులందరూఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ మొబైల్ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిసంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ (ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.ప్రభుత్వం అందించే వివిధ రైతు సంక్షేమ పథకాలు వ్యవసాయ సేవలను సులభంగా పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవడం ముఖ్యమైనది.కావున గొల్లపెల్లి మండలంలోని కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని వ్యవసాయ శాఖ తరపున కోరడమైనది అని అన్నారు

గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్రనాయకులు జువ్వాడి కృష్ణారావు...

కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 23:

కోరుట్ల పట్టణ కేంద్రంలోని భీముని దుబ్బా ప్రాంతంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణనాథుని దర్శించుకుని గణపతి హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి మున్సిపల్ వైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో కలిసి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆ గణనాథుని కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



కిషన్‌రావుపల్లెలో ఘనంగా పోషణ మాస ఉత్సవం

పోషకాహారంతో తల్లులు, పిల్లల ఆరోగ్యం -- అవగాహన కల్పించిన ఐసీడీఎస్ అధికారులు...

కోరుట్ల అర్సి ఇంచార్జ్ (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23:

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ అనుబంధ గ్రామమైన కిషన్‌రావుపల్లెలో పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐలాపూర్ గ్రామ సర్పంచ్ రామకృష్ణ, కిషన్‌రావుపల్లె వార్డు సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే ఐసీడీఎస్ కోరుట్ల సెక్టార్ సూపర్‌వైజర్ తేజస్విని ఈ కార్యక్రమంలో పాల్గొని పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడవచ్చని వివరించారు. గర్భిణులు, బాలింతలు, తల్లులు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడంతో పాటు పిల్లలకు వయస్సుకు తగిన పోషకాహారం అందించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్ ఎన్. భాగ్యలక్ష్మి, ఆయా మున్నీబి కార్యక్రమాన్ని నిర్వహించగా, తల్లులు, బాలింతలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోషకాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.



జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటి అధ్యక్షునిగా అబ్దుల్ బారీ.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23 :

జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఎన్నికలు ఈ నెల 4న జరుగగా ఎంఏ. బారీ విజయం సాధించినట్లు ఎన్నికల కమిషనర్ మహ్మద్ ఇమ్రాన్ ప్రకటించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఏ.బారీ 1598 ఓట్లు, మహమ్మద్ అబ్దుల్ రహమాన్ కమాల్ 1592, మహమ్మద్ ఆసీఫ్ ఖాన్ 601, మహమ్మద్ జావిద్ రజీ 185, మహేమూద్ అలీ అఫ్రార్ 186, మహమ్మద్ సలాఉద్దీన్ మూన్నా 146 ఓట్లు సాధించగా, నోటాకు 76 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. ఎంఏ. బారీ తన సమీప ప్రత్యర్థి మహమ్మద్ అబ్దుల్ రహమాన్ కమాల్ పై 6 ఓట్ల తేడా విజయం సాధించినట్లు ప్రకటించి, విజయం సాధించిన ఎంఏ. బారీకి ఎన్నికల కమిషనర్ మహమ్మద్ ఇమ్రాన్ విజయ ధృవీకరణపత్రాన్ని అందించారు. అనంతరం అధ్యక్షులు ఎంఏ. బారీ మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలోని మసీదుల కమిటీ ఎన్నికలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిటి సభ్యులు తఫ్సీర్ పాషా, రఫీక్, ఇంతియాజ్, సయ్యద్ అజీమ్, ఆదిల్ పటేల్, అఖిల్ ఉద్దీన్ జావిద్, ముజాహిద్ పట్వారీ, మోసిక్, నేహల్, నాహిద్, జమీర్ అలీ అద్నాన్, నాజీం, హైదర్, సులేమాన్, షఫీ ఫెరోజ్, ఫాహద్, రుమాన్, మస్తాన్, రిజ్వాన్, ఇర్షద్, రెహాన్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా సాంస్కృతిక సారథికి నూతన కార్యవర్గం

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23:

జగిత్యాల జిల్లా సాంస్కృతిక సారథి నూతన కార్యవర్గాన్ని నియమించారు. సంస్థ కార్యకలాపాలను మరింతసమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.
గౌరవ అధ్యక్షుడిగా ఎములాడ మహిపాల్, గౌరవ సలహాదారులుగా ఎస్.వి. మల్లిక్ తేజ, పలిగిరి రాజేందర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా రాగుల పరుశురాం గౌడ్ నియమితులయ్యారు.అధ్యక్షుడిగా మంచిరి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కారం రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోగి అశోక్, సంయుక్త కార్యదర్శిగా కోట రమ్య, కోశాధికారిగా లావుడ్యా సురేష్ నాయక్, ప్రచార కార్యదర్శిగా పంబాల రమేష్ బాధ్యతలు స్వీకరించనున్నారు.
జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

సాఫ్ట్ బాల్ పోటీలలో జాతీయస్థాయికి ఎంపిక గోవిందారం విద్యార్థి....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23

ఈ నెల 19 నుండి 22 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొన్న భీమారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గోవిందారంలో 9వ తరగతి చదువుతున్న బండపల్లి జశ్వంత ఈనెల 27 నుండి 30 వరకు మహారాష్ట్రలో ని శంభోజి నగర్ లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకుఎంపికయ్యాడు ఈ సందర్భంగా జస్వంత్ ను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్పాక్ హుస్సేన్ ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యళ్ళ అమర్నాథ్ రెడ్డి బోయిని పెల్లి ఆనంద్ రావు సాఫ్ట్ బాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ జిల్లా అకాడమీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి చక్రధర్ రావు మాజీ కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



కొలువుతీరిన వినాయకులను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్....

జగిత్యాల గొల్లపల్లి/ (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23:

జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించి, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు మండపాల్లో కొలువుదీరిన వినాయకులను దర్శించుకుని ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులకు, స్థానిక ప్రజలకు గణేష్ నవరాత్రి శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ స్వామివారి కృపతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ లంబోదరుడిని వేడుకున్నానని అన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23:

జగిత్యాల పట్టణ కేంద్రంలోవినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ముందుగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో ఆమె మాట్లాడి గణేష్ నవరాత్రి వేడుకల వివరాలను తెలుసుకున్నారు.గణనాథుడి ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లరపు స్వప్న, గిరిధర్, బొలుసాని శ్రీనివాస్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



బాలామృతం ప్రతి పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది సూపర్ వైజర్ శైలజ.....

జగిత్యాల/సారంగాపూర్ (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 23

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఐ సి డీ ఎస్ సూపర్ వైజర్ శైలజ అధ్వర్యతన సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ 3 వ అంగన్వాడీ కేంద్రం లో మంగళవారం పోషణ్ మాస్ ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషకాహారాల ప్రదర్శన చేసి అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి ఐ సి డీ ఎస్ సూపర్ వైజర్ తల్లులకు,అవగాహన కల్పించారు. 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకుఇచ్చేటటువంటి బాలామృతం ప్రతి పిల్లవాని ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఆరు నెలలు నిండిన ప్రతి పిల్లవానికి బాలమృతంని ప్రతిరోజు తప్పనిసరిగా తినిపించాలని,అంగన్వాడి సెంటర్లు అందించేటటువంటి సేవలు ప్రతి గర్భిణీలు,బాలింతలు , 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.





అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు పెట్టే ఆరోగ్య లక్ష్మి మెనూ చార్ట్ గురించి కూడా తల్లులకు వివరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు చేయడం జరిగింది. ఈరోజు షెడ్యూల్లో భాగమైనటువంటి అంగన్వాడి కేంద్ర నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది తదానంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లత , ఏ ఎన్ ఎం అరుణా,అంగన్వాడీ టీచర్ పుష్ప,ఆశ కార్యకర్త, గ్రామస్తులు,తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు

విదేశీ ఉద్యోగాల మోసాలు..
రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ కీలక హెచ్చరిక

- విదేశీ ఉద్యోగాల పేరుతో పెరుగుతున్న మోసాలపై రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక
- అధిక జీతాల ఆశ చూపి సైబర్ నేరగాళ్లుగా మారుస్తున్నారని వెల్లడి
- నకిలీ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశం
- సోషల్ మీడియా, జాబ్ పోర్టల్స్‌పై నిఘా పెట్టాలని కీలక సూచన
- అక్రమ ఏజెంట్లను గుర్తించేందుకు గ్రామ పంచాయతీల సహాయం తీసుకోవాలని సలహా

విదేశీ ఉద్యోగాల పేరిట సాగుతున్న మానవ అక్రమ రవాణా, మోసాలు అందోళనకరంగా పెరిగిపోతుండటంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీవ్ర అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ కీలక మార్గదర్శకాలతో కూడిన అడ్వైజరీని జారీ చేసింది. నకిలీ ఏజెంట్లపై ఉక్కుపాదం మోపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.అధిక వేతనాలు ఆశచూపి అమాయకులను ప్రలోభపెడుతున్న మోసగాళ్లు, వారిని అక్రమ మార్గాల్లో (“డాంకీ రూట్స్”) విదేశాలకు తరలిస్తున్నారని కేంద్రం తన నివేదికలో పేర్కొంది. అక్రర బాధితులను బంధించి, బలవంతంగా సైబర్ నేరాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాల్లోకి నెడుతున్నారని హెచ్చరించింది. ఇటీవలి కాలంలో ఈ తరహా మోసాలు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించింది.
ఈ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలను కేంద్రం నిర్దేశించింది. సోషల్ మీడియా, జాబ్ పోర్టల్స్‌లో వస్తున్న అనుమానాస్పద ఉద్యోగ ప్రకటనలపై సైబర్ సెల్స్ ద్వారా నిఘా ఉంచాలని సూచించింది. బాధితుల నుంచి డిజిటల్ సంభాషణలు, నగదు చెల్లింపుల రికార్డులను కీలక ఆధారాలుగా వెంటనే సేకరించాలని ఆదేశించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ అనుమతి లేకుండా నడుస్తున్న ఏజెన్సీలను తక్షణమే మూసివేయాలని స్పష్టం చేసింది.నకిలీ ఏజెంట్లపై మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం (యాంటీ ట్రాఫికింగ్) కింద కఠిన కేసులు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించింది. అక్రమ వలసల ముప్పుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ‘ఇ-మైగ్రేట్’ పోర్టల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించింది. అనధికార ఏజెంట్లను గుర్తించే ప్రక్రియలో గ్రామ పంచాయతీలను సైతం భాగస్వాములను చేయాలని కేంద్రం పేర్కొంది.



